# సీఎం చిత్రపటాలకు పాలాభిషేకం



ఇబ్రహీంపట్నం : పాలాభిషేకం చేస్తున్న వికలాంగులు, నాయకులు, ప్రజాప్రతినిధులు



పెగడపల్లి: సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న వీఆర్వోలు

**దివ్యాంగులకు పింఛన్ పెంచడంపై, వీఆర్ఏలను క్రమబద్ధీకరించడంపై ఆయా వర్గాల పాలాభిషేకాలు**

సారంగాపూర్, జూలై 24: సీఎం కేసీఆర్ దివ్యాంగుల పింఛన్ రూ.4,016 పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడంపై బీర్‌పూర్ మండలం తుంగూర్ గ్రామంలో దివ్యాంగులు వర్షంలోనే సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్యాంగులు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్, తెలంగాణ ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి శీలం రమేశ్, గ్రామ యూత్ ప్రెసిడెంట్ కొల్లూరి సుజన్, కార్యకర్తలు వడ్లూరి తిరుపతి, పూడూరి మొగిలి, కొల్లూరి నరేశ్, రాజన్న, శ్రీనివాస్, రమేశ్ పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం, జూలై 24: మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రి కొప్పుల ఈశ్వర్, కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జాజాల భీమేశ్వరి, వైస్ ఎంపీపీ లక్ష్మారెడ్డి, వికలాంగుల సంఘం అధ్యక్షుడు రాజేందర్, నాయకులు నేమూరి సత్యనారాయణ, జగన్ రావు, జీవన్, జేడీ సుమన్, పొన్కంటి వెంకట్, సుదర్శన్, రాములు, జలేశ్, భూమేశ్వర్, శ్యామెల్, రెబ్బాటి రాజేందర్, శేఖర్, రాజేందర్ పాల్గొన్నారు.

మల్లాపూర్, జూలై 24: గ్రామాల్లోని వీఆర్ఏల ఉద్యోగాలను క్రమబద్ధీకరించడంతో పాటు పే స్కేల్ పెంచుతూ జీవో జారీ చేయడంపై పట్ల హర్షం వ్యక్తం చేస్తూ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో వీఆర్ఏల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వీఆర్ఏల సంఘం మండలాధ్యక్షుడు షేక్ రఫీ హైమద్ మాట్లాడుతూ, తమ సమస్యలను గుర్తించి పరిష్కరించిన సీఎం కేసీఆర్‌కు తాము ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలిపారు. ఇక్కడ గౌరవాధ్యక్షుడు రామెల్ల కిషన్, వీఆర్ఏలు తొగరి రాజేందర్, ఉరుమడ్ల శ్రీనివాస్, అరిగడ్డి నవీన్, వినోద్, నితీశ్, నరేశ్, లావణ్య, పద్మ, బాజన్న, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్, జూలై 24: బీర్‌పూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. వీఆర్ఏలు హర్షం వ్యక్తం చేస్తూ సీఎం కేసీఆర్‌కు, ప్రభుత్వానికి రుణపడి ఉంటామన్నారు. అలాగే మంత్రి కేటీఆర్ బర్త్ డే సందర్భంగా చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో వీఆర్ఏలు రాజయ్య, భూపతి, ఇమామ్, మల్లయ్య, రాజేశ్, మల్లేశ్, రవి, గంగాధర్, సతీశ్ పాల్గొన్నారు.

మల్యాల, జూలై 24: మండలకేంద్రంలోని బ్లాక్ చౌరస్తా వద్ద వీఆర్ఏలు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. తమకు విద్యార్హతలను బట్టి మూడు తరగతుల వారీగా విభజించి, ప్రత్యేకంగా పేస్కేలును ఏర్పాటు చేయడంతో వీఆర్ఏలు హర్షం వ్యక్తం చేశారు. ఇక్కడ సాజిద్, సంజీవ్, మహేశ్, సత్తయ్య, సల్మాన్, గంగయ్య తదితరులున్నారు.

పెగడపల్లి, జూలై 24: తమకు పే స్కేల్‌తో పాటు, క్రమబద్ధీకరణ చేస్తూ జీవో జారీ చేయడంపై తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వోలు సీఎం కేసీఆర్, మంత్రులు కేటీఆర్, హరీశ్‌రావు, ఈశ్వర్, ఎమ్మెల్సీ కవిత చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం స్వీట్లు పంచి సంతోషం వ్యక్తం చేశారు. మంత్రి కేటీఆర్ జన్మదినం సందర్భంగా జీవో జారీ చేయడంపై కేక్ కట్ చేసి, సంబురాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో వీఆర్వోల సంఘం నాయకులు ఎల్దాసరి ప్రవీణ్, తుమ్మల నాగరాజు, గుమ్మడి తిరుపతి, పర్శె భాస్కర్, ఏల్పుల కనకయ్య, గోపాల్‌రెడ్డి, ప్రవీణ్ ఉన్నారు.



ఎమ్మెల్యేకు తమ ప్రాడక్టులను అందజేస్తున్న నిర్వాహకురాలు

## మహిళలు ఆర్థికంగా ఎదగాలి

- జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్
- జాబితాపూర్‌లో హోం ఫుడ్ యూనిట్ ప్రారంభం

జగిత్యాల రూరల్, జూలై 24: మహిళలు ఆదాయాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. జాబితాపూర్ గ్రామంలో మహిళా స్వశక్తి సంఘ సభ్యురాలు ఎన్ఆర్ఎల్ఎం ద్వారా రూ.5 లక్షల రుణంతో ఏర్పాటు చేసిన ధనలక్ష్మి సహజ పిండి వంటలు, హోం ఫుడ్ యూనిట్‌ను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ దేశంలోనే ఆదర్శంగా నిలుస్తున్నారని, అలాగే మహిళల సంక్షేమానికి ఎన్నో అభివృద్ధి పథకాలు ప్రవేశపెడుతున్నారని తెలిపారు. మండలంలో లక్ష్మీపూర్, అంతర్గాం, జాబితాపూర్, అనంతారం, కల్లెడ, సంగంపల్లి, మోతె తదితర గ్రామాల్లో మహిళా సంఘాల వారు మంచి యూనిట్లను నెలకొల్పి పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీపీ రాజేంద్ర ప్రసాద్, రైతుబంధు సమితి మండలాధ్యక్షుడు నక్కల రవీందర్ రెడ్డి, సర్పంచులు మమత-సతీశ్, నారాయణ గౌడ్, ఎంపీటీసీ స్వప్న శ్రీనివాస్, ఆత్మ చైర్మన్ రాజిరెడ్డి, ఏపీడీ సుధీర్, ఎంపీడీవో రాజేశ్వరి, డీపీఎంలు వెంకటేశం, మల్లేశం, మహాత్మా గాంధీ నేషనల్ ఫెలో నవ్య, ఎస్‌బీఐ ఏడీబీహెచ్ జగిత్యాల బ్రాంచ్ చీఫ్ మేనేజర్ మహేశ్, ఎస్‌బీఐ కొత్త బస్టాండ్ బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్, ఏపీఎం గంగాధర్, సెర్ప్ అధికారులు చంద్రకళ, త్రివేణి, దాస్, నాయకులు జలంధర్, కొత్తూరి తిరుపతి, మహేశ్, రంజిత్, రాజు, దిలీప్, రమేశ్, గంగారాం, సూర్య ప్రకాశ్, శ్రీనివాస్, మోహన్, చిర్ర నరేశ్, లక్ష్మణ్, రాజు, సత్తిరెడ్డి, మోహన్‌రెడ్డి, మాజీ జిల్లా సమాఖ్య కార్యదర్శి మారు సత్తవ్వ, మండల సమాఖ్య సభ్యులు సునీత, సంధ్య, శ్రీలత, భవానీ, వీవోఏలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## యూనిట్లను త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలి

- కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా
- ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అధికారులతో సమావేశం

జగిత్యాల, జూలై 24: ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన యూనిట్లను త్వరితగతిన గ్రౌండింగ్ చేయాలని కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ఆమె అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, దళిత బంధు, ఎస్సీ, బీసీ, మైనార్టీ పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల యూనిట్లను వెంటనే గ్రౌండింగ్ చేయాలన్నారు. రెండో విడుత గొర్రెల యూనిట్లను గ్రౌండింగ్ చేసి, అవసరమైన నిధుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని సూచించారు. వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ద్వారా రూ.లక్ష యూనిట్లను గ్రౌండింగ్ చేయాలన్నారు. ఇటీవల మైనార్టీలకు ముఖ్యమంత్రి ప్రకటించిన రూ.లక్ష యూనిట్‌కు ప్రభుత్వం త్వరలో విధివిధానాలు జారీ చేస్తుందని తెలిపారు. దళిత బంధు కింద నియోజకవర్గానికి 1100 చొప్పున ప్రభుత్వ ఆదేశాల మేరకు ఎంపిక చేయాలని సూచించారు. అవసరమైన భూముల కేటాయింపుపై ఆర్డీవోలు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. వర్షాకాలం సీజన్‌లో వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు చేపట్టాలన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా జిల్లా అధికారులకు కేటాయించిన లక్ష్యాల్లో మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. అలాగే పలు అంశాలపై అధికారులతో చర్చించారు. పంచాయతీ భవనాల నిర్మాణాలు, సబ్ సెంటర్ భవన నిర్మాణాలను ఆయా ఏజెన్సీలు త్వరితగతిన పూర్తి చేయడానికి సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బీఎస్ లత, దివాకర, ఆర్డీవోలు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న అధికారులు



ప్రజావాణిలో మాట్లాడుతున్న కలెక్టర్

### ప్రజావాణిలో దరఖాస్తుల స్వీకరణ

జగిత్యాల కలెక్టరేట్, జూలై 24: జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా, అదనపు కలెక్టర్లు అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఇప్పటి వరకు 710 అర్జీలు ప్రజావాణికి వచ్చాయని, ఇందులో 304 దరఖాస్తులను పరిష్కరించామని, మిగతా 388 దరఖాస్తులను ఆయా శాఖాధికారుల కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కాగా సోమవారం ప్రజావాణికి 36 దరఖాస్తులు వచ్చాయి. ఇక్కడ అదనపు కలెక్టర్లు బీఎస్ లత, దివాకర, ఆర్డీవోలు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## చర్చిల అభివృద్ధికి రూ.96.50 లక్షల నిధులు

**ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**

**మంత్రి ఈశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపిన క్రిస్టియన్లు**

ధర్మపురి, జూలై 24: రాష్ట్ర సంక్షేమశాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పంపిన ప్రతిపాదనల మేరకు నియోజకవర్గంలో చర్చిల నిర్మాణం, మరమ్మతులు, ఇతర అభివృద్ధి పనులకు ప్రభుత్వం రూ.96.50 లక్షల నిధులను మంజూరు చేసింది. ఈ మేరకు ప్రభుత్వ కార్యదర్శి సయ్యద్ ఓమర్ జలీల్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మైనార్టీల సంక్షేమంలో భాగంగా చర్చిల నిర్మాణం, మర్మమతులకు నిధులు మంజూరు చేస్తున్నట్లు జారీ చేసిన జీవోలో పేర్కొన్నారు. ధర్మపురి, బుగ్గారం, పెగడపల్లి, గొల్లపల్లి, వెల్గటూర్, ధర్మారం మండలాల్లోని 27 చర్చిలకు సంబంధించి 47 రకాల పనులకు నిధులను వెచ్చించనున్నారు. ఈ సందర్భంగా చర్చిల పాస్టర్లు, క్రిస్టియన్లు మంత్రి ఈశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళలు ధైర్యంగా ఫిర్యాదు చేయండి : ఎస్పీ

జగిత్యాల కలెక్టరేట్, జూలై 24: విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని, ధైర్యంగా ముందుకువచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ భాస్కర్ భరోసా అందించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో షీ టీం, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ టీంల పని తీరుపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, మహిళలు, చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీస్ శాఖ పటిష్ట చర్యలు చేపట్టిందని తెలిపారు. మహిళల భద్రతకు ప్రభుత్వం షీ టీమ్స్ ఏర్పాటు చేసిందన్నారు. సామాజిక మధ్యమాల్లో జాగ్రత్తగా ఉండాలని పేర్కొన్నారు. మహిళలు, యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు 8712670783 లేదా డయల్ 100కు సమాచారం ఇవ్వాలని సూచించారు. జిల్లాలో ఆరు నెలల్లో షీ టీం బృందాలు ద్వారా 69 అవగాహన కార్యక్రమాలు నిర్వహించి సుమారు 7 వేల మంది విద్యార్థులకు అవగాహన కల్పించారని, షీ టీం ద్వారా 27 ఫిర్యాదులు రాగా 3 ఎఫ్ఐఆర్‌లు, 13 పిట్టీ కేసులు నమోదు చేశామని వెల్లడించారు. మహిళలు, విద్యార్థినులను వేధిస్తున్న 11 మందికి వారి తల్లిదండ్రులు సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. సమావేశంలో ఎస్‌బీ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్ రావు, షీ టీం ఎస్ఐ వెంకటేశ్వర్లు, ఏఎస్ఐ వలీ బేగ్, మహిళా కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డే లో భాగంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన 37 మంది అర్జీదారులతో ఎస్పీ భాస్కర్ నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని ఆదేశించారు.

ఎస్పీ ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు స్థానిక ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో మద్యం తాగి వాహనాలు నడిపి, ట్రాఫిక్ నియమాలు పాటించని 26 మందికి ట్రాఫిక్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్‌లో ఇన్‌స్పెక్టర్ రఫిక్ ఖాన్ కౌన్సెలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో ఆర్ఎస్ఐ కృష్ణ, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

## బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొని వ్యక్తి మృతి

కథలాపూర్, జూలై 24: చింతకుంట శివారులో బైక్ అదుపుతప్పి చెట్టును ఢీకొట్టగా ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన సోమవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. భీమారం మండలం దేశాయిపేట గ్రామానికి చెందిన గండికోట రాజం (42) అనే వ్యక్తి మృతి ఆదివారం ఉదయం మెట్‌పల్లి మండలం జగ్గాసాగర్‌లో ఉంటున్న బంధువుల ఇంటికి బైక్ పైవెళ్లి రాత్రివేళ తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో చింతకుంట శివారులో బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కన చెట్టును ఢీకొని తీవ్రగాయాలపాలై అక్కడే పడిపోయాడు. సోమవారం ఉదయం స్థానికులు గుర్తించి చికిత్సకు మెట్‌పల్లిలోని ఓ దవాఖానకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుర్లు, కుమారుడు ఉన్నారు. మృతుడి భార్య ఎల్లవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ వివరించారు.

## గొడిసెలపేటలో గొర్రెల యూనిట్ల పంపిణీ

వెల్గటూర్, జూలై 24: ఎండపల్లి మండలంలోని గొడిసెలపేటలో గోపు కొమురయ్య, చిలుకూరి వెంకటయ్య, తోడేటి చిన్నయ్య, రెబ్బ చంద్రయ్య, ఆగండ్ల జలేంధర్‌కు మంజూరైన గొర్రెల యూనిట్లను పశు వైద్యశాఖ అధికారులు, సర్పంచ్ మెతుకు స్వరూప-స్వామి అందజేశారు. గ్రామంలో ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్న 149 మందికి అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలో వందశాతం గొర్రెల పంపిణీ పూర్తయిందని, ఇందుకు కృషి చేసిన మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పశు వైద్యాధికారి శ్రీప్రియ, యాదవ సంఘం అధ్యక్షుడు అల్లె వెంకటేశ్ యాదవ్, నాగుల భానయ్య తదితరులు ఉన్నారు.

## కిట్స్‌లో రాజేశ్వరావు వర్ధంతి

హుజూరాబాద్ రూరల్, జూలై 24: సింగాపూర్ కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మాజీ రాజ్యసభ సభ్యుడు వొడితెల రాజేశ్వరావు వర్ధంతిని సోమవారం ప్రిన్సిపాల్ డాక్టర్ కందుకూరి శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వొడితెల చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పిన్సిపాల్ మాట్లాడుతూ రాజేశ్వరరావు గ్రామీణ ప్రజలకు సాంకేతిక విద్యను అందుబాటులో తేవడానికి తనవంతు కృషి చేశారన్నారు. పేదలకు ఎంతో సాయం చేశారని గుర్తు చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.